RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

మార్చి : 26 మంగళవారం సంపుటి : 29 సంచిక : 64


## మార్కాపురంలో అన్నాకు జననీరాజనం...



# వైఎస్సార్సీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం

### జగనన్నను మళ్ళీ సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు... అన్నా రాంబాబు

అగ్నిన్యూస్, మార్కాపురం: వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని.. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని 31వ వార్డులోని మౌలాలి బజారు, తోళ్ల ఖాసీం బజారు, సుబ్బారెడ్డి వీధి, ఆంజనేయ స్వామి గుడి ఎదురు లైన్, విద్యా నగర్ వీధుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మార్కాపురం వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని మార్కాపురం అభ్యర్థి అన్నా ప్రజలను అభ్యర్థించారు. మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ముందుగా వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. అనంతరం హెూలీ పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు జనరంజక పాలన అందించారన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించారని తెలిపారు. మరోసారి వైఎస్సార్సీపీని గెలిపించాలని కోరారు. అబద్ధపు హామీలు ఇచ్చే టీడీపీ కూటమి చెప్పే మాటలను... ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తోన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని జోష్యం చెప్పారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు,వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు,ఎంపీపీలు,వైస్



ఎంపీపీలు,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్ లు,కో - ఆప్షన్ సభ్యులు,మార్కెట్ యార్డ్ చైర్మన్,వైస్ చైర్మన్లు,డైరెక్టర్ లు, మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ మెంబర్లు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు,సభ్యులు,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు,మండల పార్టీ కన్వీనర్ లు,కమిటీ సభ్యులు,పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు,జెసియస్ ఇంచార్జి లు, సచివాలయ కన్వీనర్ లు,సోషల్ మీడియా సభ్యులు,గృహ సారదులు,వైసీపీ కుటుంబ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపందాలను ప్రారంభించిన కేపి సతీమణి కల్పనారెడ్డి



అగ్నిన్యూస్, కోమరోలు: మండలంలోని అల్లినగరం పంచాయితీ తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి తిరునాళ్ళ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు స్వాగతం పలికి తిరుమల నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎడ్లపందాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు వెంకట నాయుడు, అల్లినరం సర్పంచ్ బంగారు రత్నాలు, వైస్ ఎంపిపి మౌలాలి, వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం , ఎంపిటిసిలు జాజం వెంకట రమణ, తిరుపతి, వైసిపి నాయకులు చేదుళ్ళ రమణారెడ్డి, గోల్కొండ నాయబ్ రసూల్, సుభాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## గిద్దలూరు నుంచే పోటీ చేస్తా - ఆమంచి స్వాములు



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలో ఆదివారం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి చీరాల జనసేన పార్టీ నాయకులు ఆమంచి స్వాములు హాజరయ్యారు. ముందుగా భారీ ర్యాలీలో పాల్గొన్న అమంచి స్వాములు తర్వాత వేదికపై మాట్లాడుతూ... తాను గిద్దలూరు నియోజకవర్గం నుంచే స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. తనకు ఇక్కడ టికెట్టు కేటాయించకపోవడంపై కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని ఆమంచి స్వాములు అన్నారు. అతి త్వరలో గిద్దలూరులోనే స్థిరనివాసం ఏర్పరచుకుంటానని తెలిపారు.

## మేము లోకలే..

### గిద్దలూరు వైకాపా అభ్యర్థి నాగార్జున రెడ్డి సతీమణి కల్పనారెడ్డి



అగ్నిన్యూస్,కోమరోలు:కుందూరు కుటుంబం, ఉడుముల కుటుంబం గిద్దలూరు తాలూకాకు సుపరిచిత వ్యక్తులే అని మా మామ కేపి కొండారెడ్డి,మా నాన్న ఉడుముల శ్రీనివాస రెడ్డి కంభం నియోజక వర్గంకు శాసనసభ్యులుగా పనిచేశారని అలాగే గిద్దలూరు, కోమరోలు, రాచర్ల, బెస్తవారిపేట మండలాల్లో వీరికి రాజకీయ మిత్రులు,బంధుత్వాలు,కార్యకర్తలు ఉన్నారని కల్పనా రెడ్డి విలేకరుల సమావేశంలో గుర్తుచేశారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ నా భర్త కేపి నాగార్జున రెడ్డి ని గిద్దలూరు అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి మా కుటుంబం గిద్దలూరు లోనే జీవనం కొనసాగిస్తున్నామని కాబట్టి మాకుటుంబం నాన్ లోకల్ కాదు గిద్దలూరు కి లోకల్ అని పేర్కొన్నారు. మామీద చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దు అని తెలిపారు. నా భర్త మార్కాపురం శాసన సభ్యులు గా ఉన్నప్పుడు మార్కాపురంలోనే ఉంటూ నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేవారని తెలిపారు. గిద్దలూరు లో వార్డుల వారీగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించే సమయంలో వారి సమస్యలు అడుగుతుంటే మాకు ఇబ్బందులు ఏమి లేవు మేమంతా వైసిపి అభిమానులమే గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో వైసిపికి విజయం చేకూర్చాము ఈ ఎన్నికల్లో కూడా కుందూరు నాగార్జున రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలియచేస్తున్నారు అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంగయ్య చౌదరి, జడ్పీటిసి వెంకటనాయుడు, వైస్ ఎంపిపి,ఎంపిటిసి తిరుపతి, వైసిపి నాయకులు చేదుళ్ళ రమణారెడ్డి, నాగేశ్వరరావు,గోల్కొండ నాయాబ్ రసూల్ ,పలువురు సర్పంచ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని వస్తువులను రైళ్లలో తరలిస్తే కఠినచర్యలు

## గిద్దలూరు రైల్వే స్టేషన్ పరిధిలో అక్రమ వెదురు బొంగులు పట్టివేత




అగ్నిన్యూస్, గిద్దలూరు: అనుమతులు లేని వస్తువులను రైళ్లలో తరలిస్తే కఠిన చర్యలుంటాయని గిద్దలూరు ఆర్పిఎఫ్ ఎస్ఐ పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్లో ట్రైన్ నెంబర్.17252 కాచిగూడ నుండి గుంటూరు వెళ్లే రైలులో అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగులను తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకుని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జమాల్ వలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా వెదురు బొంగులను ఏ ఇతర అనుమతులు లేని వస్తువులను రైళ్లలో తరలిస్తే రైల్వే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమన్యాయం

# జగనన్న కే సాధ్యం- తాటిపర్తి



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావజాలంతో రాష్ట్రంలో సమన్యాయంతో జగనన్న పరిపాలన కొనసాగిస్తున్నారని వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు కోటేశ్వరరావు. చెన్నయ్య. మెడబలిమి రాజశేఖర్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాటిపర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాలు మతాలు ప్రాంతాలకు ప్రాధాన్యత ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి చెందిన19 మందికి ఎమ్మెల్యే పదవులు మూడు ఎమ్మెల్సీలు ఏడు మున్సిపల్ చైర్మన్లు 77 మంది జడ్పీటీసీలు ముగ్గురు వైస్ చైర్మన్లు ఇచ్చి సామాజిక న్యాయం సమన్యాయం తనకు మాత్రమే సాధ్యమని చరిత్ర పుటలలో ఎక్కిన ఘనత జగనన్నకి మాత్రమే దక్కుతుందన్నారు. వైఎస్ఆర్సిపి విధానం ఒకటే అని జన బలం ఉండి ధన బలం లేకున్నా ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పించడమే జగనన్న లక్ష్యమన్నారు. రాష్ట్రంలో గత పరిస్థితులు ఎలా ఉన్నాయి ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని గతం పరిస్థితులు మాత్రం తాను చేపట్టనని నేను మీలో ఒకడిని మీ వాడిని అన్నారు... ప్రతి ఒక్కరు సమస్యలు తెలుసుకునడానికి ఆ సమస్యలను భవిష్యత్తులో పరిష్కరించడానికి నా మేనిఫెస్టోలో మీ సమస్యను పరిష్కార మార్గం చూపడానికే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యాను అన్నారు.తను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మీ సమస్యల పరిష్కారానికి మాత్రమే కృషి చేస్తున్నారని నేను క్రింద స్థాయి నుండి వచ్చానని తాటిపర్తి తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని నిత్యం సమస్యల పరిష్కారానికి తన ఇంటి గేటు ఎన్నడు తెరిచే ఉంటుందని తెలియజేశారు. ఇతరులకు చెబితే సమస్యలు పరిష్కారం కావని నేరుగా సమస్యలు తెలియజేసే అధికారం నా కుటుంబ సభ్యులకు ఎప్పటికీ ఉంటుందన్నారు. మీ సమస్యలు పరిష్కారానికి జగనన్న మీ నియోజకవర్గ అభ్యర్థిగా నీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యుడిగా తనను నియమించారని మనదంతా ఒకే కుటుంబమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చేయి చేయి కలుపుదాం జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించమంటూ ఆయన కోరారు. గత ప్రభుత్వాలు ఎన్నికల జరిగిన ఐదేళ్లకు ఒకమారు ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రదక్షిణ చేస్తూ ఉండేవారని కానీ మన ప్రభుత్వంలో ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్లలోనే గడపగడపకు మన ప్రభుత్వం అంటూ నేరుగా శాసనసభ్యులు సైతం మీ గృహాల వద్దకు వచ్చారని ఆయన తెలిపారు. మీకు మంచి జరిగితేనే తనకు పాలపించాలని కోరిన ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం మాత్రమే అన్నారు. గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను గత ప్రభుత్వాలు ఎలా ఇబ్బందులు పెట్టాయో ఇబ్బందులకు గురి చేశారు రాష్ట్ర ప్రజలు మరువనున్నారు. ప్రభుత్వంలో మంచి జరిగితేనే సంక్షేమ ఫలాలు మీ చేతికి అందితేనే మనమంతా ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలియజేద్దా మని ఆయన కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతుందని న్యాయం జరిగి ఉంటేనే మన ప్రభుత్వాన్ని ఆదరిద్దామని అని పిలుపునిచ్చారు. మంచి చేసే పార్టీని గెలిపిద్దామా లేక ఒక్కడి పైకి రాష్ట్రంలోని అన్ని పార్టీలతో కుమ్మక్కై అధికార దాహంతో యుద్ధం ప్రకటించిన కురుక్షేత్ర సైనికులకు మద్దతు తెలియజేద్దామా అంటూ ఆయన ప్రశ్నించారు. అనంతరం పెద్ద సంఖ్యలో వచ్చిన సామాజిక వర్గానికి చెందిన నేతలు శాలువాలు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మాల సామాజిక వర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు నాయి బ్రాహ్మణులతో కెపి ఆత్మీయ సమావేశం



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాలకు సంబంధించిన నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి అధ్యక్షతన గిద్దలూరు టౌన్ నల్లబండ బజార్ లోని నాయీ బ్రాహ్మణుల కాలనీలో ఉన్న శ్రీ పట్టాభి రామ దేవాలయం, త్యాగరాజు స్వామి ఆలయ ఆవరణంలో జరుగుతాయనికావున ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణుల సోదర సోదరిమణులు పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని వారు కోరారు.

## వైకాపా గెలుపుకోసం

# నాగార్జున రెడ్డి సోదరి పద్మ విస్తృత ప్రచారం



అగ్ని న్యూస్, గిద్దలూరు: మున్సిపాలిటీ పరిధిలోని పి.అర్ కాలనీ, అర్బన్ కాలనీలలో గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కోసం నాగార్జున రెడ్డి సోదరి పద్మ , అపర్ణ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు నిచ్చారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటీర్లు నిస్వార్థ సేవకులు

# తాటిపర్తి చంద్రశేఖర్



అగ్నిన్యూస్, యగ్రొండపాలెం : రాష్ట్ర ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలన్న రీతిలోనే రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను రూపొందించిందని కానీ మహాకూటమి వారిని కించపరిచే విధంగా మాట్లాడటం దారుణమని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తికి చెందిన తెదేపా అభ్యర్థి బొజ్జల సుధీర్ వాలంటీర్ వ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడడం వారి రాజకీయ పరాకాష్టకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వాలంటరీ వ్యవస్థలు వెనుకబడిన కులాలు మాత్రమే ఉన్నారని వారిని పిలిచే పరిచే విధంగా మహాకూటమికి చెందిన తెదేపా జనసేన బీజేపీలు విషపు ప్రచారాలు చేయటం రాష్ట్ర ప్రజలపై వారికున్న ఆపేక్ష ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. అధికార పీఠం కోసమే వారు మహాకూటమిని ఏర్పాటు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాలంటీర్ వ్యవస్థను నిజంగా దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజు ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను రూపొందించింది అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందన్న రీతిలోనే మహాకూటమి వాలంటీర్ల పై విషయం కక్కుతుందని ఆయన ఆరోపించారు. నిజంగా ప్రతిపక్ష పార్టీలకు ప్రజలపై అవగాహన ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వాలంటీ వ్యవస్థను మెచ్చుకునే రీతిలో ప్రవర్తించాలని అలా కాక నిత్యం ప్రజల మేలుకోసమే మిధున నిర్వహిస్తున్న వాలంటీర్లను దారుణంగా విమర్శించడం వారికి మాత్రమే దొరుకుతుందని ఇటువంటి పార్టీలను దరి చేరని వద్దని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రజలకు మేలు వ్యక్తులను నిందించడం వారిపై జనసేన అధ్యక్షులు పవన్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు మరువనున్నారు. అదే బాటలో ప్రస్తుతం బొజ్జల సుధీర్ చేసిన వాక్యాలు సైతం సుమోటోగా ఈసీ తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ రామావత్ అరుణాబాయి, జడ్పిటిసి విజయభాస్కర్, మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి,జమీవుల్లా ,నాయకులు మోర్తాల సుబ్బారెడ్డి ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో ఊపందుకున్న చేరికలు ...



అగ్నిన్యూస్, యర్రగొండపాలెం: దోర్నాల మండలం రామచంద్రకోట నుండి సర్పంచ్ తో పాటు నాయకులు వెంకిరెడ్డి ఆద్వర్యం లో టీడీపీ నుంచి పలు కుటుంబాల వారు వైసీపీలో చేరారు. అలాగే గుడిపాడు గ్రామం నుండి 3 కుటుంబాలు వైకాపా తీర్ధం పుచ్చుకున్నాయి. వీరికి వైపాలెం వైకాపా ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెన్న కాశీ రెడ్డి ,వెన్న వెంకట్ రెడ్డి ,వెన్న కాశేశ్వరెడ్డి ,కార్యకర్తలు ఉన్నారు.

## అనాథ పిల్లలకు అండగా...

## గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం



అగ్ని న్యూస్, బేస్తవారిపేట :మండలంలోని జేబీ కృష్టాపురంలో తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలైన ముగ్గురు పిల్లలకు దాతల సహాయంతో గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం సభ్యులు సోమవారం ఆర్ధిక సహాయం అందజేశారు. రూ. 1,30,000 నగదు పిల్లల పేరు పై పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ఫిక్సిడ్ చేసి బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు పాలకవీటి బాలచెన్నయ్య మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చెయ్యడానికి మా రజకులు ఎప్పుడు ముందు ఉంటారని , ఈ కార్యక్రమానికి స్వచ్ఛందగా స్పందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలసందలపల్లె రామాంజనేయులు, తురిమెళ్ళ సురేష్, బోయలపల్లి నాగ కిరణ్, లక్ష్మీ రంగయ్య , కొండేటి రాజు, చలిజాముల ఖాదరయ్య తూర్పునాటి గోపాల్, అలసందలపల్లె పాండు, బూతరాజు వెంకటేశ్వర్లు, వేములపాటి చెన్నయ్య, పెనుగునూరి కాశి, గుండ్రెడ్డి కోటి రెడ్డి, రాస కవిత, గంజెరపల్లి లక్ష్మీ, చాంద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే భవిష్యత్

### కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి: టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి పొదిలి పట్టణంలోని 7,8 వ వార్డులలో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమలో 7,8వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిచ్చిరెడ్డికి నివాళులు అర్పించిన

# అన్నా కృష్ణచైతన్య



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని ఎదురాళ్లపాడు పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పుణుగోటి పిచ్చిరెడ్డి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మార్కాపురం వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య పిచ్చిరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసిపికి మంచి నాయకునిగా ఉన్న పిచ్చిరెడ్డి మన మద్యలేక పోవడం మనకు తీవ్ర నష్టం అని చైతన్య వ్యాఖ్యానించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఇలాంటి నాయకులకు మన గెలుపుద్వారా నివాళులు అర్పించాలన్నారు.

## వైసిపి నాయకులు టిడిపిలో చేరిక



అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు నగరంలోని 50వ డివిజన్ నెహ్రు కాలని కిచెందిన వైసీపీ నాయకులు షేక్ సలాం, జి బాబు, రావణబోయిన రవి కుమార్, ఎమ్.సాయి, నిడదల జనార్దన్ లు, 48వ డివిజన్ కు చెందిన వైసీపీ యువత వేమూరి సుబ్బారావు, వేమూరి నాగేశ్వరావు, వేమూరి మధులు ఆ పార్టీని వీడి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగింది. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు అనుచరులు 50 మందికీ, 48 వ డివిజన్ లో 20 మందికి జనార్దన్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమ్మ వెంకటేశ్వర్లు, చింతపల్లి రాంబాబు, ఏనుగంటి వెంకటేశ్వర్లు, దుగ్గిపోగు కళ్యాణ్, పాదర్తి సుబ్బారావు, వేమూరి శ్రీను, గుమ్మళ్ళ సుబ్బారావు, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, నుసం చెన్నయ్య, డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది

### హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ చెన్నుపల్లి కాశయ్య



అగ్ని న్యూస్, మార్కాపురం: గత 5 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎందరో అభాగ్యులకు చేయూతను అందించగలిగామని ఈ సహకారాన్ని దాతలు ఇలాగే కొనసాగించి తోడ్పాటును అందించాలని హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ చెన్నుపల్లి కాశయ్య పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పలు సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం,నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ ,రక్తదానం, పేద ప్రజలకు ఆపరేషన్లు చేయించడం. మందుల పంపిణీ ఇలా మరెన్నో సేవా కార్యక్రమాలు లాక్ డౌన్ దగ్గర నుండి నేటి వరకు కొనసాగించగలిగామని మహోన్నతమైన సేవా కార్యక్రమాలకు దాతలు ఆర్థిక సహాయం అందించాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.



## టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ జడ్పీటిసి రావి




అగ్ని న్యూస్,తర్లుపాడు: తర్లుపాడు మాజీ జడ్పీటిసి రావి బాషాపతిరెడ్డి వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం మండలకేంద్రం తర్లుపాడులో నిర్వహించిన సమావేశంలో రావి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. భాషాపతి రెడ్డి కుటుంబంతో పాటు వారి అనుచర వర్గం సుమారు 300 కుటుంబాలకు పైగా భారీ ర్యాలీతో తుమ్మలచెరువు నుండి బయలుదేరి తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. అదేవిధంగా సహకార సంఘం బ్యాంకు సొసైటీ ప్రెసిడెంట్ తిప్పిరెడ్డి. వెలుగొండరెడ్డి, ఎంపీటీసి గంగవరపు సామెల్ వైసీపీని వీడి సైకిల్ పార్టీకి చేరువయ్యారు. వీరితోపాటు నాయుడు పల్లి, తర్లుపాడు లోని పలువురు నాయకులు, కార్యకర్తలు టిడిపి పార్టీలోకి వచ్చారు. తెలుగుదేశం పార్టీని నమ్మి కొంతమంది నాయకులు, కార్యకర్తల తోపాటు పలు కుటుంబ సభ్యులందరిని ఆహ్వానించి మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల. నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ అందరినీ ఆదరించే పార్టీ అని సాదరంగా ఆహ్వానించారు. ముందుగా మండలాన్ని సుదీర్ఘంగా పాలించి ప్రజలతో మమేకమైన రావి కుటుంబ సభ్యులు వైసిపి వీడి టిడిపిలోకి వస్తున్న దానికి మద్దతుగా మండలంలోని కేతగుడిపి, బుడ్డపల్లి, జగన్నాధపురం, సూరేపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాలతోపాటు పలువురు గ్రామాల ప్రజలు వారి వెంట నడిచి భారీగా ర్యాలీతో మండల కేంద్రానికి చేరుకొని టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద ధనిక అనే వర్గాలు చూడకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ అందర్నీ ఆదరించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టిడిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన మహా నాయకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టబోతుందని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండమైన మెజార్టీతో నన్ను గెలిపించాలని తెలియజేశారు. కందుల కుటుంబం పేదలపై కనికరమే తప్ప కటుత్వంతో వ్యవహరించే కుటుంబం కాదని కనికరిస్తే కంటికి రెప్పలా చూసు కోవడంలో కందుల కుటుంబం ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బెజవాడ. సురేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ పులివేముల. ఏసుదాసు, మండల పార్టీ అధ్యక్షులు ఉ డుముల. చిన్నప్ప రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు మేకల. వెంకట్ యాదవ్, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాటంరాజు తిరునాళ్ల ఏర్పాట్లపై సమావేశం



అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ గంగా భవాని సమేత వేణూతల కాటంరాజు స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా సోమవారం స్వామివారి పూజానంతరం దేవస్థానం అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ అధ్యక్షతన ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మార్గదర్శకులు రామనబోయిన హరిబాబు యాదవ్ తిరుణాలకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లను, వేలం పాటలు నిర్వహించడం పై దిశా నిర్దేశం చేశారు. కాటంరాజు తిరునాళ్ల ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా స్వామివారి తిరుణాళ్లని నిర్వహించాలని తెలియజేయడం స్వామివారి తిరుణాల రోజు వాలంటీర్ గా సేవ చేయదలచిన వారు సంస్కృతిక కార్యక్రమాలు చేయదలచినవారు మీ యొక్క వివరాలను ఆలయ కమిటీ సభ్యులకు తెలియ జేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గౌరవాఅధ్యక్షులు పల్లెబోయిన పోలురాజు యాదవ్, ముంగమూరి పొలయ్య యాదవ్ ,న్యాయసలహాదారులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, గౌరవ సలహాదారులు ఆచార గ్రామ పెద్దలు, కోడె రాజులయ్య యాదవ్,పాముల రాజయ్య యాదవ్, కోడె పెద్దిరాజు యదవ్, పాముల రుషికేశవ్ యాదవ్, గంగమ్మ పూజారులు అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి మేకనబోయిన గురుప్రసాద్ యాదవ్,కోశాధికారి గుమ్మ యల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గుమ్మ బలనాగయ్య యాదవ్, ఒంటెరు నాగేశ్వరరావు యాదవ్, నాలి కొండయ్య యాదవ్,గంగుల యల్లయ్య యాదవ్, మొర్రి పిచ్చయ్య యాదవ్, మువ్వ ఐలయ్య యాదవ్,సహాయ కార్యదర్శులు కాయకాకుల శ్రీను యాదవ్ , గోసు సుబ్బారావు యాదవ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్, మేకల సత్యనారాయణ యాదవ్,ఈర్ల ఎర్రయ్య యాదవ్ పాల్గొన్నారు.

## వైకాపాను వీడి టీడీపీలోకి



అగ్నిన్యూస్, కంభం : గిద్దలూరు నియోజకవర్గం లో అధికార వైకాపా ను వీడి పలువురు టీడీపీలో చేరుతున్నారు. కంభం జడ్పీటీసీ జ్యోతి, అర్ధవీడు ఎంపీపీ వెంకటరావు, తురిమెల్ల సర్పంచ్ సుభద్ర,మావుటూరు సర్పంచ్ ఈశ్వరీబాయి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీనితో వైకాపాకు భారీ షాక్ తగిలినట్లయింది.

## విద్యానగర్‌లో అన్నా ప్రచారానికి విశేషస్పందన



అగ్నిన్యూస్, మార్కాపురం : పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో సోమవారం సాయంత్రం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు నిర్వహించిన ప్రచారకార్యక్రమానికి విశేషస్పందన లభించింది. అన్నా ఇంటింటికి వెళ్ళి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళలు, అన్నాను ఘనంగా స్వాగతించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు ఇస్మాయిల్ అంజమ్మ శ్రీనివాస్, శ్రీశైలదేవస్థాన డైరెక్టర్ డా. కనకదుర్గ,ఎయంసి మాజీ చైర్మన్ గొలమూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు గుంటక వెంకటరెడ్డి, గొలమూరు శివారెడ్డి, కరీంబాష, కౌన్సిలర్లు, వార్డు నాయకులు బోరు శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.




అగ్ని పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.. 9441533080

Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)